మున్సిపల్ వైస్ చైర్మన్ బరిలో

"భానుముక్కల ధనలక్ష్మి...!"

ఆ మహిళ కౌన్సిలర్ కు వైస్ చైర్మన్ పదవి ఇస్తే ఎలా ఉంటుందని ఆలోచించిన టీడీపీ

- టీడీపీ నమ్ముకొని ఉంటున్న 40 ఏండ్ల అనుభవం... ఆ కుటుంబానిది..
- ఆ కుటుంబానికి మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తో పాటు రాష్ట్ర స్థాయి నాయకుల ఆశీస్సులు ఫుల్...
- నూనెపల్లె లో కొన్ని ఏండ్లు గా టీడీపీ కార్యకర్తలకు అండగా నిలిచిన ఏకైక కుటుంబం వారిది
-కుల సమీకరణాలలో.. యాదవులకు న్యాయం చేయాలంటే...
-ఆ మహిళ కౌన్సిలర్ కు వైస్ చైర్మన్ ఇస్తేనే మంచిది అంటున్న రాజకీయ నిపుణులు..
-వైస్ చైర్మన్ బరిలో వున్నా ఆ మహిళ కౌన్సిలర్ పై నంది పత్రికలో .. స్పెషల్ స్టోరీ...







నంద్యాల బ్యూరో, నవంబర్16(నంది పత్రిక):-

నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికి ఎంతో చరిత్ర కలదు. ఈ పదవిని తొలి అడుగుగా స్వీకరించి ఎందరో రాజకీయంగా ఎదిగిన వ్యక్తులు చాలా మంది వున్నారు. అంతటి ఘన చరిత్ర కలిగిన ఈ నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికి నేడు అనేకమంది పోటీపడుతుండడం విశేషం. పోటీపడుతున్న కౌన్సిలర్లలో కొందరు కౌన్సిలర్ల పేర్లను అధిష్టానం క్షుణంగా పరిశీలిస్తున్నట్టు సమాచారం. ముఖ్యంగా పట్టణంలో ఓటు బ్యాంకింగ్ అధికంగా ఉన్న కుల సమీకరణాలను కూడా పరిగలోనికి తీసుకొని వైస్ చైర్మన్ ను ఎంపిక చేస్తున్నట్లు తెలుస్తుంది. వైస్ చైర్మన్ ఎంపిక ప్రక్రియలో అన్యూహంగా ప్రస్తుతం 26 వార్డు కౌన్సిలర్ భానుముక్కల ధనలక్ష్మి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

ఎవ్వరు ఈ భానుముక్కల ధనలక్ష్మి....!

నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేసులోకి ఎన్నో పరిణామాలు అనంతరం అనూహ్యంగా వచ్చిన ఈ భానుముక్కల ధనలక్ష్మి 26 వార్డు(నూనెపల్లె) నుంచి టిడిపి పార్టీ తరపున పోటీ చేసి అత్యధిక మెజార్టీతో(536 ఓట్లతో) గెలవడం జరిగింది. గత 40 ఏళ్లుగా నూనెపల్లె ప్రాంతంలో టిడిపి పార్టీకి సేవలందిస్తున్న భానుముక్కల వెంకటేశ్వర్లు మరియు భానుముక్కల వెంకటలక్ష్మి ల కోడలు తో పాటు తిరుమలేశు భార్యగా నూనెపల్లె ప్రాంత వాసులకు ఈమె సుపరిచితురాలే. మరి ముఖ్యంగా మంచి విద్యావంతురాలు కావడం తో పాటు యాదవ కులానికి చెందిన మహిళ కావడం ఈమెకు కలిసి వచ్చినట్లు తెలుస్తుంది. వీటిలో భాగంగా టిడిపి అధిష్టానం కుల సమీకరణలు, మహిళ కోట కింద ఈ భానుముక్కల ధనలక్ష్మి పేరును వైస్ చైర్మన్ గా ఎంపిక చేసేందుకు సంసిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈమెకు వైస్ చైర్మన్ పదవి కేటాయిస్తే మున్సిపల్ పరిధిలోని యాదవ్ కులానికి చెందిన ఓటు బ్యాంకింగ్ చెక్కుచెదరకుండా ఉంటుందనే అభిప్రాయం టీడీపీ అధిష్టానం దృష్టిలో పడినట్లు సమాచారం.

వీర విజేత గా ... భానుముక్కల ధనలక్ష్మి ..

నంద్యాల మున్సిపల్ పరిధిలో మొన్న జరిగిన ఎన్నికల్లో వైసీపీ హవా జోరుకు 27 వార్డులు వైఎస్ఆర్సిపి పార్టీ కైవాసం చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. వీటిలో ఎన్జీవోస్ కాలనీ, ఏకలవ్య నగర్, లలిత నగర్, పొన్నాపురం కాలనీ, నూనెపల్లె అరుంధతి నగర్, నూనెపల్లె – ఆర్ఎస్ రోడ్డు తదితర 10 వార్డులలో వైఎస్ఆర్సిపి జెండా ఎగిరి వేసినప్పటికీ, అదే వార్డు నెంబర్ వరుసలో ఉన్న 26 వార్డులో మాత్రం టిడిపి జెండా ఎగరేయడం నూనెపల్లి ప్రాంత ప్రజలకు ఆశ్చర్యం రేకెత్తించడంతోపాటు భానుముక్కల కుటుంబంపై నూనెపల్లె ప్రజలకు ఎంత అభిమానం ఉందో ఆమె గెలుపు తో తెలిసిపోయింది. ఈ వార్డు నుంచి టిడిపి అభ్యర్థిగా గెలుపొందిన భానుముక్కల ధనలక్ష్మి ని వీర విజేతగా నూనెపల్లె ప్రజలతోపాటు నంద్యాల పట్టణ ప్రజలు పిలుస్తుండడంతో వీర విజేత మహిళా కౌన్సిలర్ గా భానుముక్కల ధనలక్ష్మి పేరు నిలిచిపోయింది.

టీడీపీ పార్టీ కి, ఎన్ఎండి కుటుంబానికి వీర విధేయులు

నూనెపల్లె ప్రాంతానికి చెందిన ఈ భానుముక్కుల కుటుంబం గత కొన్ని దశాబ్దాలుగా టిడిపి పార్టీని నమ్ముకొని, ఎన్ని ఒడిదుడుకులు వచ్చినప్పటికీ పార్టీ మారకుండా ఉండడంతో పాటు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ కుటుంబానికి వీర విధేయులుగా ఉండడంతోపాటు టీడీపీ పార్టీ కి నమ్మినబంటుగా ఉంటూ వస్తున్నారు. ఈమెకు వైస్ చైర్మన్ పదవి కేటాయిస్తే పట్టణ ప్రజలతో పాటు యాదవ కులస్తులు కూడా సంతోషం వ్యక్తం చేస్తారనే విషయాన్ని టీడీపీ పార్టీ అధిష్టానం పరిశీలించినట్లు తెలిసింది. ఏది ఏమైనాప్పటికీ ఆసక్తికరం రేపుతున్న నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికి త్వరలోనే ఫుల్ స్టాప్ పడేటట్లు కనిపిస్తోంది.

ఒక్క అవకాశం ఇవ్వండి... భానుముక్కల ధనలక్ష్మి (26 వార్డు కౌన్సిలర్):-

రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్, టిడిపి అధిష్టానం నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఒక అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాం. నంద్యాల పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు నా శ్రేయ శక్తులుగా కృషి చేస్తాను. గత 40 ఏళ్లుగా టిడిపి పార్టీని నమ్ముకుని మా కుటుంబం ఉంటున్నాం. టిడిపి పార్టీ పెద్దలు ఒక్కసారి మా కుటుంబం పై దయ చూపాలని కోరుకుంటున్నాం